ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

సోమవారం, 13 ఏప్రిల్, 2026





4 లో

పోలీసులకు మెరుగైన వసతులు కల్పిస్తే

## పోలీసింగ్ వ్యవస్థ బలోపేతం

- గోదావరిఖనిలో రూ.12.29 కోట్లతో నూతన పోలీస్ క్వార్టర్స్ ప్రారంభం.
- "అరైవ్... అలైవ్" కార్యక్రమం ఉద్యమంగా కొనసాగాలి.
- రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) డి. శివధర్ రెడ్డి.




5 లో



పేదవాడి ఆత్మగౌరవ ప్రతీక

## ఇందిరమ్మ ఇల్లు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్....

రుద్రంగి, ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర):

పేద ప్రజల ఆత్మగౌరవమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందీరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారి పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందీరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులతో నేరుగా ముచ్చటించి వారికి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు ఇల్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా లబ్ధిదారులు ప్రభుత్వ ఆది శ్రీనివాస్ కు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, గ్రామ సర్పంచ్ గండి నారాయణ, ఉపసర్పంచ్ అభిలాష్ నాయకులు గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగా నరసయ్య, మనోహర్, తరె లింగం, పూదారి మహిపాల్, చేలకల గంగాధర్ ,గంధం మనోజ్ ,ఎర్రం అరవింద్, ఉస్మాన్ పాషా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి

- బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో



- విజన్ ఆంధ్ర: చిగురుమామిడి:(ఏప్రిల్ 12)

ప్రభుత్వం అధునాతన సౌకర్యాలతో 4 ఎకరాల విస్తీర్ణంలో 1-12 తరగతి వరకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను తీసుకొస్తుండడంతో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.పాఠశాల ప్రాంగ ణంలోనే ప్రైమరీ, హైస్కూల్,జూనియర్ కాలేజీ ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సంద ర్భంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థలం పై అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పలు సూచనలు చేశారు.అనంతరం చిగురుమామిడి రైతు వేదిక వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-26 ఎస్ఎమ్ఏఎమ్ రాయితీ పై వ్యవసాయ

# రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి

**మొదటిపేజీ తరువాయి**



పనిముట్లు, యంత్రాలకు రైతులకు పంపిణీ చేశారు.24 మంది రైతులకు 40.80 లక్షల రూపా యల విలువైన అధునాతన వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు.15 రోటావేటర్లు, బెయిలర్లు, పవర్ స్ప్రేయర్లు, ఇతర పనిముట్లు పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.వ్యవసాయ శాఖ తరుపున చాలా సంవత్సరాల తరువాత ప్రజా ప్రభుత్వంలో పనిముట్లు పంపిణీ చేస్తున్నమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఇంకా ఎవరికైనా అవసరం ఉంటే అప్లికేషన్ ఇవ్వాలన్నారు.గడ్డి మోపులు కట్టే బేయిలర్లు ఎక్కువగా అవసరం ఉన్నాయని చెబుతున్నారు.అవసరాల రీత్యా వాడుకోవాలన్నారు.5 ఎకరాల పైన ఉన్న వారు ఆయిల్ ఫాం సాగు చేయాలన్నారు.చిన్న గ్రామాల్లో 50 ఎకరాలు,పెద్ద గ్రామాల్లో 100 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలన్నారు ఆయిల్ ఫాం సాగు వల ప్రకృతి ఇబ్బందులు, కోతుల ఇబ్బందులు ఉండవన్నారు. ఇటీవల గౌరవెల్లి ప్రాజెక్ట్ పై సమావేశం జరిగిందని త్వరలోనే కాలువల పనులు పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే,సర్పంచ్ ఆకవరం భవానీ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,ఆర్డీవో మహేశ్వర్,ఎమ్మార్వో ముద్దసాని రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్ ,ఇతర ముఖ్య నేతలు,సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

- చదువు చెప్పిన గురువులకు ఘనసత్కారం.
- 25 సంవత్సరాల కలిసిన 2000-2001 బ్యాచ్ ఎస్.ఎస్.సి మిత్రులు



**విజన్ ఆంధ్ర :చిగురుమామిడి : (ఏప్రిల్ 12)**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 2000–2001 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఒకే వేదిక పై కలిశారు. చిన్ననాటి స్నేహి తులతో ఆదివారం కలిసి చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు. చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను,ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు, జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు. కుటుంబ సమ స్యలు, ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది. నాడు చదువు చెప్పిన గురువులను గ్రామంలో పూలు చల్లుతూ గురువులకు స్వాగతం పలికారు.శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు,సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు విద్యాసాగర్,కే.ఎస్ అనంత ఆచార్య,పెంటం సత్య నారాయణ,జైన శ్రీనివాస్,ఎండి షాబుద్దీన్, శ్రీనివాస్, అశోక్,శ్రీధర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,పూర్వ విద్యార్థులు చీల వేణు,ముత్యాల మహేందర్,వరికోలు బాలరాజు, చింతం మహేందర్,శ్రీధర్ రెడ్డి,పి.రాజు ,బాబు, కె.రాజు, జలీల్ పాషా, పచ్చిమట్ల మహేందర్, లింగమూర్తి,డి.మహేందర్ రెడ్డి ,ఇల్లందుల నరేష్, రజనీ కాంత్, ఆంజనేయులు అచ్చ.రాజు,నవత కవిత, మానస, సంధ్యారాణి,స్వరూప స్వప్న,రమాదేవి సరోజన స్వప్న, రేణుక, యశోద హేమలత, రజిత, సువర్ణ, మంజుల,తాజ్ ఉన్నిసా,ఇతర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు



## వృద్ధుడి ఆత్మహత్య

మల్యాల, ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర ):

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో శనివారం ఒక విషాద ఘటన చోటుచేసుకుంది. అనారోగ్యం మరియు మద్యానికి బానిసైన మల్యాల భూమయ్య (62) అనే వృద్ధుడు గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూమయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, మద్యానికి బానిసయ్యారు. ఈ క్రమంలో ఇంట్లోనే ఒంటరిగా ఉంటున్న ఆయన, జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం గడ్డిమందు తాగారు. గమనించిన ఆయన పెద్ద కుమార్తె బొడ్డు లక్ష్మి, అల్లుడు రమేష్ వెంటనే 108 వాహనంలో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ భూమయ్య పరిస్థితి విషమించి అదే రోజు రాత్రి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.మృతుడి పెద్ద కుమార్తె బొడ్డు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## 14న ఉచిత కంటి వైద్య శిబిరం

మేడిపల్లి / భీమారం,( విజన్ ఆంధ్ర ) :

మేడిపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల ప్రభుత్వ పాఠశాలలో ఏప్రిల్ 14 మంగళవారం రోజున బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి మేడిపెల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉమ్మడి మేడిపల్లి ప్రజలు వినియోగించుకోవాలని ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎదులపురం దయాకర్ తెలిపాడు. ఈ శిబిరాన్ని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,ఏప్రిల్ 12( విజన్ ఆంధ్ర ):**

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లుగృహ ప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ఎస్ఐ గణేష్ హెచ్చరిక**

**విజన్ ఆంధ్ర,ముస్తాబాద్**

నకిలీ ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ దోపిడీలకు పాల్పడుతున్న సంఘటనల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముస్తాబాద్ మండల ఎస్ఐ సిహెచ్ గణేష్ సూచించారు.నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ఇటీవల చోటుచేసుకున్న ఘటనను ఉదాహరణగా ప్రస్తావిస్తూ ఆయన ఈ హెచ్చరికలు జారీ చేశారు.బోధన్‌లో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు తాము జనాభా లెక్కల (జవఅంబం) సర్వే అధికారులు అని చెప్పి ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళను లక్ష్యంగా చేసుకున్నారు. నీళ్లు కావాలని చెప్పి ఇంట్లోకి ప్రవేశించి, ఆమె చేతులు, కాళ్లు కట్టేసి సుమారు 5 తులాల బంగారం, 68 తులాల వెండి ఆభరణాలను దోచుకెళ్లినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎలాంటి అధికారిక జనాభా లెక్కల సర్వే జరుగడం లేదని ప్రజలు గుర్తుంచుకోవాలని ఎస్ఐ స్పష్టం చేశారు. ప్రభుత్వ అధికారులమని చెప్పుకునే వ్యక్తులను సరైన గుర్తింపు కార్డులు పరిశీలించిన తర్వాత మాత్రమే ఇంట్లోకి అనుమతించాలని సూచించారు.అలాగే గ్రామాలు, పట్టణాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే 100 లేదా 112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండడం అత్యవసరమని ఎస్ఐ గణేష్ తెలిపారు

## ముస్తాబాద్‌లో అనుమతులు లేకుండా జ్యువెలరీ వ్యాపారం..

# స్వర్ణకారుల ఆందోళన



**విజన్ ఆంధ్ర,ముస్తాబాద్**

మండలంలో అనుమతులు లేకుండా జ్యువెలరీ వ్యాపారం కొనసాగుతోందని ఆరోపిస్తూ స్వర్ణకార సంఘ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఔజీ× ప్రెస్ క్లబ్‌లో మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ అంశంపై తీవ్రంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "న్యూ సిరి జగదాంబ జ్యువెలరీ" అనే దుకాణం ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ రిజిస్ట్రేషన్, పాన్ బ్రోకర్ లైసెన్స్ వంటి అవసరమైన అనుమతులు లేకుండానే వ్యాపారం కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనిపై పలుమార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.మండలంలో వందలాది స్వర్ణకార కుటుంబాలు సంప్రదాయ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, ఇలాంటి అనధికారిక వ్యాపారాల వల్ల వారి ఉపాధి తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ జ్యువెలరీ దుకాణాల పెరుగుదలతో చిన్న స్వర్ణకారులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.అధికారులు తక్షణమే స్పందించి సంబంధిత దుకాణంపై తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్వర్ణకార సంఘానికి చెందిన పలువురు సభ్యులు పాల్గొని తమ సమస్యలను వివరించారు.స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సంప్రదాయ వృత్తులను కాపాడే విధంగా కఠిన నిబంధనలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు

# ప్రభుత్వ, మోడల్, గురుకుల పాఠశాలల్లో ఫలితాల జాతర



**మల్యాల, ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర ):**

మల్యాల మండలంలో ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మల్యాల మండలంలోని ప్రభుత్వ విద్యా సంస్థలు ప్రైవేట్ కళాశాలలకు దీటుగా అసాధారణ ప్రతిభ కనబరిచాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, నూకపల్లి మోడల్ స్కూల్, మరియు తాటిపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులతో విజయం సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచారు.మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ ఏడాది అద్భుతమైన ఫలితాలను సాధించారు. ప్రిన్సిపల్ శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారంఇంటర్ మొదటి సంవత్సరం: 93.26% ఉత్తీర్ణత.ఇంటర్ ద్వితీయ సంవత్సరం: 94.90% ఉత్తీర్ణత.ప్రైవేట్ కళాశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా అన్ని వసతులతో నాణ్యమైన విద్యను అందించడం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.నూకపల్లి మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభతో మండలంలోనే టాప్‌లో నిలిచారు. ప్రిన్సిపల్ ఆదిత్య తెలిపిన ప్రకారం ద్వితీయ సంవత్సరం: ఏకంగా 100% ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించారు.మెరిసిన ఆణిముత్యం: ఫీూజ ద్వితీయ సంవత్సరంలో బి. వర్షిణి 982/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. మొదటి సంవత్సరంలో కూడా 91% ఉత్తీర్ణత నమోదైంది.తాటిపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు స్టేట్ ర్యాంకులకు చేరువలో మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ప్రిన్సిపల్ మానస విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. రుచిత: 994/1000 కె. ప్రణీత: 992/1000 ?అక్షిత, పి. దీక్షిత: 467/470 ?కె. రిషిక: 437/440 ప్రభుత్వ విద్యా సంస్థల్లోని క్రమశిక్షణ, అధ్యాపకుల కృషి మరియు విద్యార్థుల పట్టుదల వెరసి మల్యాల మండలాన్ని విద్యా రంగంలో అగ్రగామిగా నిలబెట్టాయి. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బందిని మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో టీజీఎంఎస్

## లింగాపూర్ విద్యార్థుల ప్రతిభ..







రామగుండం, (విజన్ ఆంధ్ర) టీజీఎంఎస్ లింగాపూర్, రామగుండం విద్యార్థులు ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచి మెరుగైన ఫలితాలను సాధించారు. వివిధ విభాగాల్లో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో టాపర్లుగా నిలిచి సంస్థకు గౌరవం తీసుకువచ్చారు.రెండవ సంవత్సరం లో ఎంపీసీ విభాగంలో విశ్వాక్ష 986 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, బైపిసి లో వి. సహస్ర 920 మార్కులు,సీఈసీ లో సుమైనా 913 మార్కులతో ప్రతిభ చాటారు. మొదటి సంవత్సరం లో ఎంపీసీ విభాగంలో కె. వర్షిని 449 మార్కులు, బైపిసి లో కె. ఐశ్వర్య 427 మార్కులు, జజుజలో ఆర్. హర్షిత 489 మార్కులతో టాపర్లుగా నిలిచారు.ఈ విజయాల సందర్భంగా విద్యార్థులను సంస్థ యాజమాన్యం, ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలను సాధించి సంస్థకు మంచి పేరు తీసు కురావాలని ఆకాంక్షించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో

## మోడల్ స్కూల్ విద్యార్థులు






**చిగురుమామిడి:(ఏప్రిల్ 12),విజన్ ఆంధ్ర**


ఇంటర్మీడియట్ ఫలితాల్లో చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు . గ్రామీణ ప్రాంత విద్యార్థులైనప్పటికీ, క్రమశిక్షణతో చదివి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా మార్కులు సాధించారు.?సెకండ్ ఇయర్ విభాగంలో వివిధ గ్రూపులకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.?సి.ఈ.సి లో ఇ.అక్షిత 913 మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది.బై.పి.సి లో ఏ. శ్రీజ 901 మార్కులు సాధించి సత్తా చాటిందిఎం.పి.సి లో కే.లక్ష్మీ ప్రసన్న 824 మార్కులతో ప్రతిభ కనబరిచింది. ప్రథమ సంవ త్సరంలోనూ అదే జోరు ఫస్ట్ ఇయర్ ఫలితాల్లోనూ విద్యార్థులు మంచి మార్కులు సాధించి తర్వాతి తరగతికి ఉత్తీర్ణులయ్యారు:ఎం.పి.సి కే. సిరి 448 మార్కులు సాధించింది.సీ.ఈ.సి లో ఈ.వైష్ణవి 418 మార్కులు పొందింది.బై.పి.సి ఎస్.కీర్తన 371 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది.ఈ సందర్భంగా ?పాఠశాల ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థులు మరింత శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధి రోహించాలని ఆకాంక్షిస్తూ, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు

## ముస్తాబాద్‌లో ఇంటర్ ఫలితాల్లో మెరుగుదల..

# విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు





**విజన్ ఆంధ్ర,ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల కావడంతో విద్యావర్గాల్లో ఆనందం వ్యక్తమైంది. ముఖ్యంగా ఈసారి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడం విశేషం. గత ఏడాది 8.5 శాతంగా నమోదైన పాస్ శాతం, ఈసారి 23.73 శాతానికి పెరిగినట్లు అధికారులు తెలిపారు. వివిధ విభాగాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బైపీసీ రెండో సంవత్సరంలో డి. పూజ 947 మార్కులు, డి. దయానంద 903 మార్కులు సాధించి అగ్ర గాములుగా నిలిచారు. ఎంపీసీ విభాగంలో జి. హర్షిని 901 మార్కులు, ఆర్. గణేష్ శ్యామ్ 811 మార్కులు సాధించగా, సిఇసి విభాగంలో ప్రత్యూష 773 మార్కులతో మెరుగైన ఫలితాన్ని సాధించింది.ఈ ఫలితాలపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల కృషి ఫలించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇదిలా ఉండగా, సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే గడువును ఏప్రిల్ 20గా నిర్ణయించినట్లు అధికారులు వెల్లడించారు. మొదటి సంవత్సరం పరీక్ష ఫీజు రూ.530 (రెండు సబ్జెక్టుల వరకు), అదనపు సబ్జెక్టులకు రూ.180గా, రెండో సంవత్సరం ఫీజు రూ.950 (రెండు సబ్జెక్టుల వరకు), అదనంగా ప్రతి సబ్జెక్టుకు రూ.180గా నిర్ణయించినట్లు తెలిపారు. విద్యార్థులు గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు

# దశాబ్దాల సీలింగ్ భూముల సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు

## రేకొండ రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా



**విజన్ ఆంధ్ర :చిగురుమామిడి: (ఏప్రిల్12)**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామ రైతుల దశాబ్దాల కల అయిన సీలింగ్ భూముల క్రమబద్ధీకరణ సమస్య పరిష్కారానికి కీలక అడుగులు పడుతున్నాయి. ఆదివారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను రేకొండ గ్రామ బాధిత రైతులు కలిసి తమ విన్నపాన్ని మంత్రికి తెలియజేశారు.

**ప్రజా దర్బార్ హామీ దిశగా ముందడుగు**

గత నెల హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో రైతులు ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన అప్పుడే సానుకూలంగా స్పందించారు. వెంటనే చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీని రైతులు గుర్తు చేశారు. దీనికి కొనసాగింపుగా ఆదివారం చిగురుమామిడి మండల రైతు వేదిక వద్ద రైతులతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చించినట్లు వెల్లడించారు.

**- 120 ఎకరాల సమస్యపై ప్రత్యేక దృష్టి**

రేకొండ గ్రామ పరిధిలోని సుమారు 120 ఎకరాల సీలింగ్ భూముల సమస్యను ప్రభుత్వం పరిగణిస్తోందని మంత్రి తెలిపారు.నిబంధనల ప్రకారం రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారుమంత్రి స్పందనపై రేకొండ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ,గత ప్రభుత్వాల హయాంలో పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న నమ్మకం కలిగిందని రైతులు పేర్కొన్నారు. తమ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రైతులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే,ఆర్డీఓ మహేశ్వర్,తహసీల్దార్ రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, చీల లక్ష్మారెడ్డి, గాదెపాక సునీల్, రేకొండ రైతులు పరుపాటి వెంకట్ రెడ్డి, గడ్డం కొమురయ్య, అరిగేలా రాజేందర్,బావు సుధాకర్,పొర్ల మల్లయ్య, గంగం ఆదిరెడ్డి,రాగుల సంపత్ రెడ్డి,చాడ సతీష్ రెడ్డి,అప్పల రాజయ్య, పిక్కాల శ్రీనివాస్,మామిడి చంద్రయ్య,మామిడి వెంకటయ్య,అందే సతీష్, వంగ అనిల్ కుమార్, చంచల సంజీవ్,చంచల మొండయ్య,చంచల లక్ష్మయ్య,మల్గ రాజవ్వ, కొంగుండ చేరాలు,కాశపాక వెంకటవ్వ, పీరాళ్ళ రవీందర్,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ముత్యంపేటలో వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే సత్యం

**మల్యాల, ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర ):**

మల్యాల మండలంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం ముత్యం పేట గ్రామంలో పర్యటించారు. గ్రామానికి చెందిన బానాల శారద – తిరుపతి కుమార్తె వివాహ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, వారి ఆ పేద కుటుంబానికి అండగా ఉంటూ, తన వంతు సహాయంగా పది వేల రూపాయలు నగదును 'పెళ్లి కానుక'గా అంద జేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల సుఖ దుఃఖాల్లో పాలుపంచుకోవడం తన బాధ్యతని, పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తమ ఇంటి వేడుకకు పిలవగానే వచ్చి, ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే కి బానాల శారద – తిరుపతి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యపు శంకర్, సంత ప్రకాశ్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పోలీసులకు మెరుగైన వసతులు కల్పిస్తే పోలీసింగ్ వ్యవస్థ బలోపేతం

**మొదటిపేజీ తరువాయి**



- **గోదావరిఖనిలో రూ.12.29 కోట్లతో నూతన పోలీస్ క్వార్టర్స్ ప్రారంభం.**
- **"అరైవ్... అలైవ్" కార్యక్రమం ఉద్యమంగా కొనసాగాలి.**
- **రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) డి. శివధర్ రెడ్డి.**

పెద్దపెల్లి ప్రతినిధి ఏప్రిల్-12(విజన్ ఆంధ్ర)

పోలీసు సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించడం ద్వారా పోలీసింగ్ వ్యవస్థ మరింత బలోపేతం అవు తుందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) డి. శివధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం గోదావరిఖని ఐబీ కాలనీలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.12.29 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన పోలీస్ క్వార్టర్స్‌ను ఆయన ప్రారంభించారు.2024 ఫిబ్రవరి 22న ప్రారంభమైన ఈ నిర్మాణంలో ఏసీపీ, ఆర్ఐ, ఆర్ఎస్ఐ, ఏఆర్ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల కోసం ఆధునిక సౌకర్యాలతో నివాస గృహాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్వార్టర్స్ ద్వారా పోలీసు సిబ్బంది జీవన ప్రమాణాలు మెరుగు పడటంతో పాటు విధుల్లో మరింత సమర్థత కనబరుస్తారని డీజీపీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేపట్టిన "అరైవ్... అలైవ్" కార్యక్రమాన్ని ఉద్యమంగా కొనసాగించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయడం, డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై శిక్షణలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు."వేగం కన్నా ప్రాణం ముఖ్యం" అనే సందేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. అలాగే సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసు అధికారులు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు పెంపొందించుకుని ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబాల అనుభవాలను ప్రజలతో పంచుకోవడం ద్వారా అవగాహన మరింత పెరుగు తుందని డీజీపీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మల్టీజోన్-× ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, టీజీపీఐసీఎస్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి గీత్, ఏసీపీలు, సీఐలు,ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఖాకీల కన్నీరు.. తీరని సరెండర్ బాకీ

- కర్తవ్యంలో సింహాలు.. కష్టాల్లో దీనులు
- శాంతిభద్రతల రక్షకులపై ఆర్థిక భారం
- ఇంట్లో పిల్లల ఫీజులు.. బయట వడ్డీల బాదుడు
- ఆసుపత్రి బిల్లుల కోసం ఆరాటం
- సరెండర్ నిధుల కోసం పోరాటం
- తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వంకు విన్నపాలు



**రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర)**

చెమట చిందించినా చేతికందని 'సరెండర్' నిధులు

రాష్ట్రం నిద్రపోతున్న వేళ... వారు మేల్కొంటారు. పండుగలకు దూరమై, పలకరింపులకు కరువై, సమాజ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెడతారు. కానీ, నేడు అదే పోలీస్ వ్యవస్థ నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. గొంతు విప్పి అడగలేరు.. అలాగని ఆకలిని భరించలేరు. తమకు రావాల్సిన 'సరెండర్ లీవ్' నిధులు మంజూరు కాక, వేల సంఖ్యలో పోలీసులు ఆర్థిక ఊబిలో కూరుకుపోతున్నారు. సుమారు ఒక్కొక్కరికి మూడు నుండి ఐదు లక్షల రూపాయలు వరకు 5 సరెండర్ లీవ్ నిధులు రావాలి అంటే అర్థం చేసుకోవచ్చు.

**సెలవు లేదు.. దానికి బదులిచ్చే పైసా లేదు**

సాధారణ ఉద్యోగికి ఆదివారం సెలవు ఉంటుంది. కానీ పోలీసులకు అది 'అత్యవసర' సమయం. ఏడాదంతా కష్టపడి, కనీసం సెలవులు కూడా వాడుకోకుండా విధుల్లో నిమగ్నమయ్యే పోలీసులకు, ఆ మిగిలిపోయిన సెలవులను నగదుగా మార్చుకునే (సరెండర్ లీవ్) వెసులుబాటు ఉంది. అయితే, గత కొంతకాలంగా ఈ నిధుల విడుదల నిలిచిపోవడంతో కింది స్థాయి కానిస్టేబుల్ నుంచి పైస్థాయి అధికారుల వరకు అందరూ అల్లాడిపోతున్నారు.

**తల్లిదండ్రుల అనారోగ్యం..**
**పిల్లల ఫీజులు.. తీరని అప్పులు**

"నా బిడ్డ స్కూల్ ఫీజు కట్టాలని సరెండర్ బిల్లు మీద ఆశ పెట్టుకున్నాను. బిల్లు పెట్టి నెలలు గడుస్తోంది కానీ పైసా రాలేదు. శాంతిభద్రతల కోసం రోడ్డు మీద నిలబడి లాఠీ పట్టుకుంటున్నాను కానీ, ఇంట్లో నా భార్య ముందు తల దించుకుంటున్నాను."

**ఒక కానిస్టేబుల్ ఆవేదన**

ఇది ఒక్కరి బాధ కాదు. రాష్ట్రవ్యాప్తంగా వేల కుటుంబాల దీనగాథ.ఆపరేషన్ల కోసం ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నా ప్రభుత్వం నుంచి రావాల్సిన సొమ్ము అందడం లేదు. బయట వడ్డీలకు తెచ్చుకున్న అప్పులు కొండలా పేరుకుపోతున్నాయి. సమాజంలో 'సింహం'లా కనిపించే పోలీస్, తన ఇంటి ఆర్థిక అవసరాల ముందు కుంచించుకుపోతున్నాడు.వ్యవస్థను కాపాడే చేతులు.. సాయం కోసం ఎదురుచూపులు చూస్తున్నాయి. నేరస్తులను పట్టుకోవడంలో చూపించే వేగం, వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకు చూపడం లేదన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. పోలీసులు సమ్మె చేయలేరు, ధర్నాలు చేయలేరు. వారి క్రమశిక్షణే వారికి ఇప్పుడు శాపంగా మారిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రభుత్వమే తక్షణం స్పందించి**
**నిధులు విడుదల చేయాలి**

యూనిఫాం వెనుక ఉన్న మనిషిని గుర్తించాలి. వారి త్యాగాలకు విలువ కట్టలేకపోయినా, కనీసం వారికి రావలసిన న్యాయబద్ధమైన సొమ్మును వెంటనే విడుదల చేయాలి. ఆ ఖాకీ కళ్లలోని కన్నీరు తుడవాల్సిన బాధ్యత పాలకులదే.

## ఆదిరెడ్డి గెలుపుపై మొక్కు తీర్చుకున్న తాళ్ల హరినాథ్



**మల్యాల, ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర ):**

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ఆదివారం కట్ట పోచమ్మ ,గ్రామ పోచమ్మ, బద్ది పోచమ్మ , మోతుకుల ఎల్లమ్మకు, తన అభిమాన సర్పంచ్ అభ్యర్థి దారం ఆదిరెడ్డి కి,ఉంగరం గుర్తు వచ్చినందుకు,తన అభిమాని తాళ్ళ హరినాథ్ ,సర్పంచ్ గా ఆదిరెడ్డి గెలిచిన తర్వాత వెండి ఉంగరాలు మొక్కు చెల్లిస్తానని, మొక్కు కోగా, ఆదివారం ఆ మొక్కను చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమం లో ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి మ్యాక లక్ష్మణ్, తాళ్ల హరినాథ్, 12వ వార్డు మెంబర్ కట్కూరి శ్రీనివాస్,బాలే శ్రీనివాస్, కనుకుంట్ల రాజయ్య,సాయి కిరణ్,వంశీ తదితరులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణే లక్ష్యం

**సిబ్బంది సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత**
**క్షేత్రస్థాయిలో పోలీసు వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి**
**డీజీపీ జితేందర్ రెడ్డి**




రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర)

రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) జితేందర్ రెడ్డి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుడిగాలి పర్యటన చేస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ముందుగా ఉన్నతాధికారులతో కలిసి పోలీసు అధికారులతో కీలక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఆయన పోలీసు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, నూతనంగా నిర్మించిన అర్మ్డ్ అధికారుల, సిబ్బంది నివాస గృహాల సముదాయాన్ని గ్రీన్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.... సిబ్బంది సంక్షేమమే తమ ప్రాధాన్యత అని, మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారు మరింత ఉత్సాహంతో విధులు నిర్వర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులందరినీ సమన్వయం చేస్తూ క్షేత్రస్థాయిలో పోలీసు వ్యవస్థ పనితీరును మెరుగుపరచాలని డీజీపీ ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. నివాస సముదాయాల ప్రారంభం అనంతరం ఆయన అక్కడి మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణపై సందేశాన్ని ఇచ్చారు. ఈ పర్యటనతో స్థానిక పోలీసు వర్గాల్లో నూతనోత్సాహం నెలకొంది. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడబోమని ఆయన స్పష్టం చేశారు. చివరగా సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను డీజీపీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రేంజ్ ఐజిపి చంద్ర శేఖర్ రెడ్డితో పాటు సీపీ అంబర్ కిషోర్ ఝా, ఇతర ఉన్నత స్థాయి పోలీసు అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అక్షర విజయాల ఆకాశం



లింగాపూర్ టీజీఎంఎస్ ప్రభంజనం
విశ్వాక్ష (986) విశ్వరూపం
- వర్షిని (449) విజయఢంకా
ఇంటర్ ఫలితాల్లో మెరిసిన
రామగుండం ఆణిముత్యాలు

**రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర)**

రామగుండం మండలంలోని టీజీఎంఎస్ లింగాపూర్ విద్యార్థులు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి తమ సంస్థ కీర్తిని చాటారు. ఆదివారం విడుదలైన ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో విశ్వాక్ష 986 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, బైపీసీలో వి. సహస్ర 920 మార్కులు, సీఈసీలో సుమైనా 913 మార్కులతో సత్తా చాటారు. ప్రథమ సంవత్సరం విభాగంలోనూ విద్యార్థులు పోటాపోటీగా మార్కులు సాధించి ఎంపీసీలో కె. వర్షిని 449, బైపీసీలో కె. ఐశ్వర్య 427, సీఈసీలో ఆర్. హర్షిత 489 మార్కులతో టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి. సదానందం మాట్లాడుతూ, విద్యార్థుల నిరంతర కృషి, ఉపాధ్యాయుల అంకితభావం వల్లే ఈ అసాధారణ విజయాలు సాధ్యమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం పట్ల యాజమాన్యం, అధ్యాపక బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఈ క్రమశిక్షణను ఇలాగే కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను స్థానికులు కూడా ప్రశంసలతో ముంచెత్తారు. సమష్టి కృషితోనే ఈ అత్యుత్తమ ఫలితాలు వెలువడ్డాయని, రాబోయే రోజుల్లో సంస్థను మరింత ఉన్నత స్థానంలో నిలుపుతామని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**అర్హులైన అందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం...**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.**

**పెద్దపెల్లి ప్రతినిధి ఏప్రిల్-12(విజన్ ఆంధ్ర)**

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం బురహన్మియపేట గ్రామంలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గుజ్జుల రవళి--విజేందర్ రెడ్డి, బొంగోని రమ సంపత్, గుజ్జుల లావణ్య--ప్రశాంత్ రెడ్డి కుటుంబాలకు చెందిన నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొని ఇళ్లను ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. తరువాత నర్సాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతోందని తెలిపారు. ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షల సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ దశల వారీగా ఇళ్ల మంజూరు జరుగుతుందని హామీ ఇచ్చారు.రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. త్వరలో తెల్ల రేషన్ కార్డు దారులకు బీమా పథకం ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు పంట మార్పిడి ద్వారా ఆదాయం పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గోపు రజిత లక్ష్మ రెడ్డి,నర్సపూర్ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు,మరియు పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర)**

12న విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఢిల్లీ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. వీూజ మొదటి సంవత్సరం విద్యార్థిని ఎం. అబిత 470 లో 468 మార్కులు సాధించగా, వీూజ రెండవ సంవత్సరం విద్యార్థులు వి. నర్మత మరియు బి. అక్షయలు తలా 1000 లో 992 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మక స్థానాన్ని సంపాదించారు.ఈ సందర్భంగా ఢిల్లీ జూనియర్ కళాశాల మరియు ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ అధినేత కొత్త సతీష్ రెడ్డి గారు మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, పట్టుదల మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## అంబేద్కర్ 135వ జయంతి పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర )**

నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వేములవాడ డివిజన్ కేంద్రంలో నిర్వహించనున్న అంబేద్కర్ శోభాయాత్ర వాల్ పోస్టర్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని ఏప్రిల్ 14న సాయంత్రం 5 గంటలకు వేములవాడ డివిజన్ కేంద్రంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. వేములవాడ తిప్పాపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమయ్యే ఈ శోభాయాత్ర కోరుట్ల బస్టాండ్ మీదుగా టెంపుల్ వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను యువతలో చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులి రాంబాబు గౌడ్, అరుణ్ తేజ చారి, దొబ్బల ప్రవీణ్, భానోత్ నరేష్ నాయక్, జింక శ్రీధర్, పోకల సాయి, మైలారం రాము స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు తాతను పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో "సాన్వి కళాశాల " విజయదుంధుబి"




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర)**

తెలంగాణా ఇంటర్మీడియట్ ఫలితాల్లో కరీంనగర్ రేకుర్తి కి చెందిన సాన్వి డిఫెన్స్ అకాడమీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో జిల్లాలోనే అత్యుత్తమ మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఎం.పి.సి మొదటి సంవత్సరం లో భూంపెల్లి అజయ్ కుమార్ 470 మార్కులకు గాను 466 మార్కులు, కాసార్ల శ్రీరామ్ 464,పోలవేణి అభిరామ్ 462 మార్కులు, సి.ఇ.సి లో పి. అశ్వంత్ 462, కళ్లెం ధనుష్ 458 మార్కులు సాధించారు.ద్వితీయ సంవత్సరం లో అజయ్ 988, సిద్దార్థ రాయ్ 978,ఎన్.అజయ్ 976 మార్కులు సాధించారు.రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు




## సరస్వతీ శిశు మందిర్ లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర)**

స్థానిక సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బల్మూరి కరుణాకర్ రావు, ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, గుర్రాల మహేశ్వర్ రెడ్డి , శ్రీరాం మొండయ్య, బొడ్ల శ్రీనివాస్ - బొడ్ల గీతారాణి కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో రాణించాలని సూచించారు.ఈ కొత్త కంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో డిజిటల్ స్కిల్స్, ప్రాక్టికల్ జ్ఞానం పెరుగుతుందని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలిపారు.కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం పట్ల డాక్టర్ చక్రవర్తుల రమణచారి, కొత్తూరి ముకుందశీ, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళ దేవి, మేచినేని దేవేందర్ రావు, రాపర్తి శ్రీనివాస్, పాక పావన క్రిష్ణ, కొలుగురి సదాశివ రెడ్డి, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్, తాటి రాజేశ్వర్ రావు, తణుకు మహేష్, ఆచార్యులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు

# కరీంనగర్‌లో యూనిక్ బాధితుల శంఖారావం



**- డబ్బులు తిరిగి వచ్చే వరకు పోరాటం ఆగదు -- పూజిత**

**- బాధితులను తప్పుదోవ పట్టించే వారిపై కేసులు నమోదు -- అంబటి జోజి రెడ్డి హెచ్చరిక**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర)**

కరీంనగర్‌లోని ఎచీ+రాం ఫంక్షన్ హాల్‌లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఆ×ఖీదీ) ఆధ్వర్యంలో యూనిక్ బాధితుల కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో బాధితులు, నాయకులు హాజరై తమ సమస్యలను వెల్లడించారు.యూనిక్ బాధితుల ఉద్యమ నాయకురాలు పూజిత గారు తన ప్రసంగంలో బాధితులు ఎదుర్కొంటున్న అన్యాయాన్ని తీవ్రంగా ప్రస్తావించారు. బాధితుల డబ్బులను వెంటనే తిరిగి చెల్లించాలని, ఆలస్యం చేసే విధానాలను పూర్తిగా ఆపాలని, మోసగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు."ప్రతి బాధితుడికి న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదు" అని ఆమె స్పష్టం చేశారు. సీనియర్ నాయకులు అంబటి జోజి రెడ్డి గారు ఉద్యమానికి బలమైన మద్దతు ప్రకటిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్యమాన్ని మరియు బాధితులను పక్కదారి పట్టించే వారిపై కేసులు నమోదు చేయిస్తామని, బాధితులకు రక్షణ కవచంలా నిలబడతామని తెలిపారు. పోలీస్ ఉన్న తాధి కారులతో మాట్లాడి బాధితులకు పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. మోసగాళ్ల, సిండికేట్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు."బాధితులను మోసం చేసే వారెవరైనా వదిలిపెట్టం" అని ఆయన స్పష్టం చేశారు.ఇతర నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మాజీ అధ్యక్షుడు ఎర్రం రాజా రెడ్డి గారు బాధితుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. అడ్వొకేట్ పి. రామారావు గారు బాధితులకు పూర్తి స్థాయి లీగల్ సపోర్ట్ అందిస్తామని, అవసరమైతే కోర్టుల్లో పోరాటం చేస్తామని తెలిపారు. కిరణ్ కుమార్ బాధితుల ఐక్యతను ప్రశంసించగా, సత్యారావు గారు స్థానిక స్థాయిలో పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.సమావేశం చివర్లో బాధితులందరూ న్యాయం సాధించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని విస్తరించాలని పిలుపునిచ్చారు

